
Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

# ధమ్మపదం - పరిశీలన
## (పండిత వర్గం )

**Dr Samudrala Priskilla**
**Department of Telugu, Assistant Professor**
**Government College (A), Rajamahendravaram**
**East Godavari, 533103, Andhra Pradesh,**
**priskilla.samudrala@gmail.com, 7075091195**

**1. ఉపోద్ఘాతం:**

"ధమ్మపదం" సుత్త పిటకంలోనీ, ఖుద్దక నికాయలో భాగం. ఇది బుద్ధుని బోధనలు స్వయంగా విన్నవారు తెలియజేసిన 423 గాథల సంకలనంగా కన్పిస్తుంది. ఇరవై ఆరు వర్గాలు ఉంటాయి. ఈ గాథలు పాళీ భాషలో రాయబడ్డాయి. ఈ ధమ్మపదం ఆసియా దేశాల్లో బాగా వ్యాప్తి చెందింది. శ్రీలంక, థాయ్‌లాండ్లో, ఆంధ్ర ప్రాంతంలో బౌద్ధ ధమ్మ  ప్రభావం కనిపిస్తుంది. తెలుగులో అనువాదాలలో శ్రీమోక్షానంద స్వామి వారి అనువాదం నుంచి గాథలు స్వీకరించడం జరిగింది. ధమ్మపదంలోని ఆరవ వర్గం అయిన "పండిత వర్గం" గురించి పరిశీలించిన అంశాలు ఈ వ్యాసంలో కన్పిస్తాయి.

2. కీలకపదాలు:

(నిగ్గయ్హవాది) సరిదిద్దేవాడు, (వజ్జదస్సినం) తప్పులను ఎత్తిచూపేవాడు, మేధావి, (సెయ్యో) మేలు, (ఉదకం) నీరు, (నెత్తికా) కాలువలు తవ్వేవారు, (ఉసుకారా) బాణాలను తయారుచేసేవారు, (తేజనం) బాణం కోల, (దారుం) కర్రను / చెక్కను, (తచ్ఛకా) వడ్రంగులు, (సేలో) రాతి కొండ / శిల, (ఏకఘనో) రంధ్రాలు లేదా పగుళ్లు లేని ఏకశిల, (రహదో) సరస్సు / జలాశయం = లోతైన నీటి నిల్వకు సంకేతం, (అనావిలో) బురద/మాలిన్యం లేని,  (అత్త) తన, (పరస్స) ఇతరులు, (పుత్తం) సంతానాన్ని, ధనం, (రట్ఠం) రాజ్యం, (సీలవా) శీలవంతుడు, (పఞ్ఞవా) ప్రజ్ఞావంతుడు, (ధమ్మికో) ధర్మాత్ముడు.(1)


3. సామాజిక అంశాలు:

నిధులు, పర్వతాలు, పగుళ్ళు లేని కొండలు, గాలి, నీరు, సరస్సు, బురద, లోతు వంటి పదాలను బట్టి ఆ కాలం నాటి ప్రకృతి, పర్యావరణ అంశాలు వాస్తవికతకు నిదర్శనంగా కన్పిస్తాయి. ధనం, అధికారం, వంటి అంశాలకు ప్రాధాన్యత ఇవ్వడం, యజ్ఞయాగాలు వంటివి చెయ్యడం ఆనాటి ప్రజల నమ్మకాలను తెలియజేస్తాయి.  మరణం అంటే భయం ఉన్న సందర్భాలు అనేకం కన్పిస్తాయి.  కాలువలు తవ్వే వారు, బాణాలు తయారు చేసే వారు, వడ్రంగులు, వంటి వారిని సకారాత్మకంగా పేర్కొనడం సామాన్య ప్రజలకు అద్దం పడతాయి. ప్రజ్ఞావతులు, శీలవంతులు, ధర్మజ్ఞులకు ప్రాధాన్యత ఇవ్వడం ధమ్మ పదం విశిష్టత.

**4. వివరణ:**

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in




**4.1.** దోషం - నిధికీ పోలిక

76 వ గాథలో ఎవరైనా గుప్త నిధిని చూపిస్తే ఎలాగైతే సంతోషిస్తామో అలాగే మనలోని తప్పులు చూపిస్తే ఆనందపడాలని, అటువంటి జ్ఞానుల స్నేహం వల్ల ఎప్పుడూ శ్రేయస్సు కలుగుతుందే తప్ప ఎన్నటికీ కీడు జరగదని, మేధావి గురించి చెప్పబడింది. శిక్షించడం కంటే లోపాలను జ్ఞానంతో సరిదిద్దడం శ్రేయస్కరమని ఈ గాథ ద్వారా గుర్తించవచ్చు. ఇక్కడ దోషాన్ని నిధితో పోల్చబడింది. నిధులు గురించిన ప్రస్తావన ఆనాటి సామాజిక భావనలకు నిదర్శనంగా కన్పిస్తుంది.

**4.2.** కొండ - స్థితప్రజ్ఞతకు పోలిక

81వ గాథ స్థితప్రజ్ఞతకు, మానసిక పరిపక్వతకు నిలువుటద్దంగా కన్పిస్తుంది. నిందల వల్ల కృంగిపోకుండా, స్తుతుల వల్ల ఉప్పొంగిపోకుండా ఉండే పండితుడు గురించి ప్రకృతి ఉపమానంతో వివరించారు. గట్టిగా ఉండే కొండపైకి గాలి ఎంత బలంగా వీచినా ఎలా కదలదో, లోకం చేసే నిందలకు గానీ, కురిపించే పొగడ్తలకు గానీ వివేకవంతుడు చలించడు. తన లక్ష్యంతో, ధర్మంతో అచంచలమైన విశ్వాసంతో నిలబడతాడు. నింద, స్తుతి అనే సామాజిక తీర్పు నుండి సామాజిక విముక్తిని ప్రబోధిస్తుంది. (2)

**4.3.** సరస్సు - పరిపక్వతకీ పోలిక:

82వ గాథలో వివేకవంతుడైన పండితుడు గురించి అంతర్గత పరిపక్వతను, ధర్మశ్రవణం వల్ల కలిగే ప్రయోజనాన్ని, ఒక ప్రశాంతమైన సముద్రం, సరస్సుతో పోలుస్తూ వివరించబడింది. లోతైన సరస్సు బురద లేవకుండా అలజడి లేని ఎంత నిర్మలంగా ఉంటుందో, సత్యాన్ని, ధర్మాన్ని విన్న వివేకవంతుడి మనస్సు కూడా అంత ప్రశాంతంగా మారుతుంది. ఇది బాహ్య ప్రాపంచిక గందరగోళం నుండి అంతర్గత శాంతి వైపు సూచిస్తున్న భావంగా పేర్కొనవచ్చు. సరస్సులో లోతు తక్కువగా ఉంటే బురద పైకి వస్తుంది, కానీ లోతు ఎక్కువ ఉన్న సరస్సు నిశ్చలంగా ఉంటుంది. అలాగే పైపైన కనిపించే జ్ఞానం కంటే, లోతైన అవగాహన అవసరమని తెలుస్తుంది. నీరు మనస్సుకు ప్రతీక. బురదనీరు అజ్ఞానానికి, నిర్మలమైన నీరు ప్రజ్ఞకు ప్రతీకగా చూడొచ్చు.

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

“సుత్వాన” అంటే శ్రుతమయ ప్రజ్ఞ అని అర్థం. బౌద్ధంలో జ్ఞాన సముపార్జన మూడు విధాలుగా ఉంటుంది. 1. శ్రుతమయ ప్రజ్ఞ - వినడం, 2. చింతామయ ప్రజ్ఞ - ఆలోచించడం, 3. భావనామయ ప్రజ్ఞ - ధ్యానం.

**4.4.** నదీ తీరం - జన్మ మృత్యు చక్రం:

85వ గాథలో మానవ స్వభావాన్ని, ఒక నదీ తీరంతో అత్యంత లోతుగా వివరిస్తుంది. ప్రజలు ఎక్కువగా ప్రాపంచిక బంధాలలోనే చిక్కుకుపోతారని, ఆ బంధాలను దాటి అవతలి ఒడ్డుకు(ముక్తికి) చేరుకునే వారు కొద్దిమంది మాత్రమే. "ఇతరా పజా తీరమేవానుధావతి" అంటే మిగిలిన వారు జన్మ మృత్యు చక్రం వెంట పరుగులు తీస్తుంటారని చెప్పబడింది. పారగామినో అంటే అవతలి ఒడ్డుకు చేరే వారు. ఈ గాధ ఆధ్యాత్మికతతో పాటు, ఆనాటి ప్రజల నమ్మకాలకు అద్దం పట్టిందని భావించవచ్చు.

**4.5.** కళ్యాణ మిత్రత్వం:

77వ గాథలో బౌద్ధ ధమ్మంలో 'కళ్యాణ మిత్రుడు' అనే పదం మార్గదర్శకంగా కనిపిస్తుంది. కళ్యాణ మిత్రత్వం' అంటే కేవలం వ్యక్తిగత స్నేహం మాత్రమే కాదు, శక్తివంతమైన సామాజిక సాధనంగా పేర్కొనవచ్చు. ఈ గాథ ప్రకారం "ఓవదేయ్యనుసాసెయ్య, అసిబ్బా చ నివారయే" అనే గాధ వచనం ప్రకారం శిక్షణివ్వడం, ఉపదేశించడం చెడును వారించడం అనే అంశాలు దాగి ఉన్నట్లు కన్పిస్తుంది. ఈనాటి విద్యా వ్యవస్థలో భాగంగా చెప్పే మెంటోర్షిప్ కీ ఉదాహరణగా పేర్కొనవచ్చు. అంతే కాదు, పౌరుడిని తప్పుడు మార్గాల నుండి కాపాడి, ఉన్నతమైన సామాజిక లక్ష్యాల వైపు నడిపించే సామాజిక భద్రతా వలయంగా చూడవచ్చు.

**4.6.** సుఖం - నిర్మలమైన మనస్సు:

79వ గాథలో ధనం, అధికారం, యజ్ఞయాగాదులతో సుఖ జీవనం రాదని, "నిర్మలమైన మనస్సు" కలిగి ఉండటమే నిజమైన సుఖమనే సామాజిక స్పృహ తెలియజేయబడింది. 'అరియప్పవేదిత ధర్మం' అంటే ఆర్యులు బోధించిన ధర్మం అని, ఆర్యులు అంటే ఆచరణ బద్ధంగా ధర్మం తెలిపే పండితులని ఈ పండితవర్గం ద్వారా గ్రహించాల్సిన అంశం. సుఖంగా జీవించాలనుకునేవారని, ధనం, అధికారానికి ప్రాముఖ్యత ఇచ్చేవారని, యజ్ఞాలు, యాగాలు నిర్వహించెవారని తెలుస్తుంది. నిర్మలమైన మనస్సుకు సంబంధించిందని ధమ్మపదంలో చెప్పడం విప్లవాత్మకమైన సామాజిక మార్పుకు నిదర్శనంగా కన్పిస్తుంది.

**4.7.** వృత్తుల నైపుణ్యం:

80వ గాథలో నిర్జీవమైన వస్తువులను మనిషి తన నైపుణ్యంతో ఎలా కావలసిన రీతిలో మార్చుకుంటాడో, పండితుడు కూడా వివేకంతో మనస్సును అదుపు చేస్తాడు. బాహ్య ప్రపంచాన్ని జయించడం కంటే, తనను తాను జయించడమే గొప్ప విజయమని ఈ గాథ సందేశం. మతపరమైన ఆచారాల కంటే, శ్రామికులైన సామాన్య వృత్తుల వారిని, కాలువ తవ్వేవారిని, వడ్రంగులను పేర్కొనడం ఆనాటి సామాజిక జీవనానికి నిదర్శనం. శ్రామికులకు, వృత్తులకు, గౌరవాన్ని ప్రాధాన్యతని ఇవ్వడం గమనార్హమైన విషయం. 'నీరు', 'బాణం', 'చెక్క' వంటి ఉపమానాలు ద్వారా స్థిరత్వం లేని మనస్సును సూచిస్తాయి.

**4.8.** ధార్మిక జీవనం:

Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

83వ గాథలో పండితుడు హెచ్చుతగ్గులను సమానంగా స్వీకరించి సామాజిక సమతుల్యతను కాపాడుతాడు. 84వ గాథ నిస్వార్థ జీవనానికి ఒక గీటురాయి వంటిది. వ్యక్తిగత లాభం కోసం అధర్మాన్ని ఆశ్రయించకూడదని ప్రభోధిస్తుంది. తన కోసం, ఇతరుల కోసం, సంతానం, సంపద, అధికారుల కోసం అధర్మ మార్గంలో అభివృద్ధిని కోరుకోని వాడే నిజమైన శీలవంతుడు, ప్రజ్ఞావంతుడు ధర్మాత్ముడని పేర్కొనబడింది. ధమ్మపదంలో విజయం కంటే విలువలకు ప్రాధాన్యత కన్పిస్తుంది. ప్రాచీన భారతదేశంలో ఉండే 'రాజ్యం' కోసం సోదరులను, తండ్రులను చంపుకునే సంస్కృతిని నిరసించడం ఒక విప్లవాత్మకమైన చారిత్రక మార్పుగా భావించవచ్చు.

"శీలం, ప్రజ్ఞ, ధర్మం" ఈ మూడూ కలిసినప్పుడే పరిపూర్ణ వ్యక్తిత్వం అవుతుందని సమగ్ర వ్యక్తిత్వాన్ని ఆవిష్కరిస్తుంది ఈ గాథ. "ధమ్మికో" పదం మతపరమైనది కాదు, సామాజిక బాధ్యతను సూచిస్తుంది. 'సుత్తనిపాత' వంటి గ్రంథాలలో 'ధార్మిక' జీవనం అంటే ("న పరస్స హేతు") ఇతరులకు హాని చేయకుండా జీవించడం అని అర్థం. ఈ పదం అత్యంత విలక్షణమైనది. సాధారణంగా ఇతరుల కోసం తప్పు చేయడం గొప్ప త్యాగంగా భావిస్తారు. కానీ బుద్ధుడు "పరుల కోసం కూడా అధర్మాన్ని ఆశ్రయించవద్దు" అని చెప్పడం ద్వారా నైతికతకు ఉన్న అత్యున్నత ప్రాధాన్యతను నిరూపించబడింది.(3)


5. **ముగింపు:**

క్రీ.పూ బుద్ధుడి కాలం నుండే సమాజం యజ్ఞయాగాదులు చేయడం, పశు బలులు ఇవ్వడం, మోక్షం కేవలం కఠినమైన క్రతువులు చేసేవారికి మాత్రమే సాధ్యమనే నమ్మకం ఉండడం, ఇవన్నీ ఆనాటి ప్రజల నమ్మకాలను, సామాజిక జీవితాన్ని ప్రతిబింబిస్తాయి. ఈ నేపథ్యంలో బుద్ధుడు "ధమ్మానువత్తినో" (ధర్మాన్ని అనుసరించడం) అనే సూత్రాన్ని ప్రవేశపెట్టాడు. అంటే, మోక్షం అనేది బాహ్య కర్మల మీద కాదు, వ్యక్తి శీలం, నైతిక ప్రవర్తన మీద ఆధారపడి ఉంటుందని తెల్పాడు. కానీ బుద్ధుడు ధర్మాన్ని సామాన్యుల భాషైన 'పాలి'లో బోధించారు. "యే చ ఖో" (ఎవరైతే) అని సంబోధించడం ద్వారా కుల, మత, వర్గ విభేదాలు లేకుండా ప్రతి ఒక్కరికీ విముక్తి మార్గం ఉందని సామాజిక సమానత్వాన్ని కాంక్షించడం కనిపిస్తుంది.

పాద సూచికలు:

(1)కీలక పదాలు: (సతం) సజ్జనులకు, (పియో) ప్రియమైనవాడు, (అసతం) దుర్జనులకు, (అప్పియో) అప్రియమైనవాడు, (మిత్తే కల్యాణే) కళ్యాణ మిత్రులను, (పురిసుత్తమే) ఉత్తమ పురుషులను, (అరియప్ప వేదితే) ఆర్యులచే ప్రవచింపబడిన - బుద్ధాది మహనీయులు వెల్లడించిన, (మనుస్సే) మనుష్యుల, (జనా) జనులు, (పారగామినో) సంసార సాగరాన్ని దాటి నిర్వాణం పొందే వారు, (ధమ్మానువత్తినో) ధర్మాన్ని అనుసరిస్తారో, (మచ్చుధేయ్యం) మృత్యు లోకాన్ని, మొ...

(2) (బుద్ధుని కాలంలో 'లకుంటక భద్దీయ' అనే అర్హతుడు ఉండేవారు. ఆయన శారీరక ఆకృతి పొట్టిగా ఉండటం వల్ల కొందరు భిక్షువులు ఆయన్ని వేళాకోళం చేసేవారు. కానీ ఆయన ఎప్పుడూ చిరునవ్వుతో, ప్రశాంతంగా ఉండేవారు. ఆయనలోని ఆ అచంచల స్థితిని చూసి ఆశ్చర్యపోయిన శిష్యులకు, బుద్ధుడు ఈ 'ఏకశిల' ఉదాహరణతో పండితుడి లక్షణాన్ని బోధించాడు.


Cover Page

INTERNATIONAL JOURNAL OF MULTIDISCIPLINARY EDUCATIONAL RESEARCH
ISSN:2277-7881(Print); IMPACT FACTOR :10.16(2026); IC VALUE:5.16; ISI VALUE:2.286
Peer-Peer Reviewed, Refereed & Open Access International Journal - As per UGC Norms
(Fulfilled Suggests Parameters of UGC by IJMER)
Volume:15, Issue:5(3), May 2026
Scopus Review ID: A2B96D3ACF3FEA2A
Article Received: Reviewed: Accepted
Publisher: Sucharitha Publication, India
Online Copy of Article Publication Available: www.ijmer.in

(3) 'ఖుద్దక నికాయ'లోని గాథ, మనుస్మృతి లేదా అర్థశాస్త్రం వంటి సమకాలీన గ్రంథాలలోని కొన్ని లౌకిక నీతులకు భిన్నంగా, సంపూర్ణ నైతికతను ప్రతిపాదిస్తుంది.

**ఆధార గ్రంథాలు:**

1. ధమ్మ పదము - బుద్ధ గీత: చర్ల గణపతి శాస్త్రి, 1995, డిజిటల్ లైబ్రరీ.
2. ధమ్మ పదం - రత్నాకరం బాలరాజు, 1994, డిజిటల్ లైబ్రరీ.
3. ధమ్మ పదం - మోక్షానంద స్వామి (అనువాదం) 1983, డిజిటల్ లైబ్రరీ.
4. బౌద్ధ దర్శనం - కత్తి పద్మారావు, లోకాయుత ప్రచురణలు.
5. HE DHAMMAPADA; The Buddha's Path to Freedom,Translated from the Páli, by Acharya Buddharakkhita, Introduction by Bhikkhu Bodhi, Buddhist Publication Society, First BPS edition 1985. (1-29to 31)
6. Dhamma padam - Buddha Geeta: Charla Gnapathi Sastri, 1995, Digital Library
7. Dhamma padam - Ratnakaram BalaRaju, 1994, Digital Library
8. Dhamma padam - Mokshananda Samy (Telugu Transolation) 1983, Digital Library
9. Bouddha Darsanam - Katti PadmaRao, Lokayuta Publications.